కాట్నపల్లి బాధితులకు 'ఐలు' పరామర్శ

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 29: కాట్నపల్లిలో కామాంధుడి చేతిలో హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని శనివారం అఖిల భారత న్యాయవాదుల సంఘం పరామర్శించింది. ఈ సందర్భంగా ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యురాలు చందాల శైలజ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. న్యాయపరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇక్కడ ఐలు బాధ్యులు, న్యాయవాదులు బాస అనురాధ, ఎరుకల ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

డీఈవోపై ఫిర్యాదు చేస్తాం

రామగిరి, జూన్ 29: జిల్లా విద్యాధికారిపై సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ స్కూళ్లకు డీఈవో వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించారు.

కేవీకేకు అవార్డులు

రామగిరి, జూన్ 29: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రానికి జోనల్ స్థాయిలో రెండు అవార్డులు లభించాయి. రాజమండ్రిలో ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు జాతీయ పొగాకు పరిశోధన సంస్థలో జరిగిన వర్క్‌షాపులో జోన్ 10లో ఉన్న 72 కృషి విజ్ఞాన కేంద్రాలు పాల్గొన్నాయి. ఇందులో రామగిరి ఖిల్లాలో విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడంలో జోనల్ లెవల్‌లో మొదటి స్థానంలో నిలిచింది. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఇన్ హార్టికల్చర్ కార్యక్రమాన్ని రైతుల్లో తీసుకెళ్లి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేసినందున ఈ విభాగంలో అవార్డులు గెలుచుకున్నది. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, ఎంఎం హెడ్ డా. శ్రీనివాస్ కేవీకేకు ఈ రెండు అవార్డులు రావడం సంతోషకరమని అన్నారు.

సుందరీకరణకు చర్యలు

పెద్దపల్లి, జూన్29: పెద్దపల్లి మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణకు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ మున్సిపల్ అధికారులు ఆదేశించారు. శనివారం మినీ ట్యాంక్ బండ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. పనులను పరిశీలించి పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ట్యాంక్‌బండ్‌పై డస్ట్ బిన్స్, యూరినల్స్, జట్టీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సొంతింటి కలను సాకారం చేస్తాం

- ఎమ్మెల్యే విజయరమణారావు
- 466 డబుల్ బెడ్రూంలు లబ్ధిదారులకు కేటాయింపు

పెద్దపల్లి, జూన్ 29: పేదల సొంతింటి కలను సాకారం చేయడమే సర్కారు లక్ష్యమని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. శనివారం పట్టణంలోని ఓ కల్యాణమండపంలో పట్టణ పేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. లాటరీ పద్ధతిన 466 మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. డబుల్‌బెడ్రూం ఇండ్లల్లో కరెంట్, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు రూ. 6.5 కోట్లు కేటాయించామని వెల్లడించారు. అంతకుముందు అదనపు కలెక్టర్ (లోకల్‌బాడి) అరుణశ్రీ మాట్లాడారు. పట్టణంలోని రాంపల్లి, చందపల్లి వద్ద నిర్మించిన 484 డబుల్ బెడ్రూం ఇండ్లకు గతంలో దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారించి అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారని, ప్రస్తుతం 466 మంది లబ్ధిదారులకు పారదర్శకంగా లాటరీ పద్ధతిన ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 17 మంది దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇండ్లు కేటాయించామని తెలిపారు. ఇందులో పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, వైస్ చైర్‌పర్సన్ నజ్మీన్ సుల్తానా మొబిన్, విద్యుత్ ఎస్‌ఈ సుదర్శన్ ఉన్నారు.

డబుల్ బెడ్రూంల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

రేషన్ డీలరే ఎంపీటీసీ!

- ఈ నెల 25న రాజీనామా..28న ఆమోదం
- నాలుగు రోజులే పదవీ కాలం
- ఐదేండ్ల పాటు కమీషన్, గౌరవవేతనం
- తాజాగా, రికవరీకి ఆదేశాలు

ఉపెద్దపల్లి మండలం రాఘవాపూర్ ఎంపీటీసీగా కొనసాగిన తోట శ్రీనివాస్ రాజీనామా చర్చనీయాంశమవుతున్నది. పదవీ కాలానికి తొమ్మిది రోజుల ముందుగానే రాజీనామా చేయడం, మూడు రోజులకే ఆమోదించడం విమర్శలకు తావిస్తున్నది. ఇన్నాళ్లూ పొందిన గౌరవ వేతనం రికవరీ చేస్తారా..? లేదా..? అన్న అనుమానం కలుగుతున్నది.

పెద్దపల్లి, జూన్ 29(నమస్తే తెలంగాణ): పదిహేనేండ్లుగా తోట శ్రీనివాస్ గ్రామంలోని చౌక ధరల దుకాణం నంబర్ 3610054కు రేషన్ డీలర్‌గా పని చేస్తున్నాడు. డీలర్‌గా కొనసాగుతూ నే 2019లో రాఘవాపూర్ ఎంపీటీసీగా ఎన్నికయ్యాడు. అప్పటి నుంచి ఎంపీటీసీగా, రేషన్ డీలర్‌గా కొనసాగాడు. అయితే, జీవో ఎంఎస్ నంబర్ 20 కన్స్యూమర్ ఎఫైర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ (సీ.ఎస్.1-సీసీఎస్) డిపార్ట్‌మెంట్ 2018 సెప్టెంబర్ 6 ప్రకారం రాష్ట్రంలో రేషన్ డీలర్ల ఎంపిక అర్హత నిబంధన ప్రకారం ఎవరైనా ఎంపీటీసీగా ఉంటే వారు డీలర్‌కి అనర్హుడు. అయినా 2019 నుంచి 2024 వరకు శ్రీనివాస్ రేషన్ డీలర్‌గా కొనసాగుతూనే వచ్చాడు. ఇంత జరిగినా రెవెన్యూ, సివిల్ సప్లైస్, మండల, జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకో లేదనే ఆరోపణ లు వచ్చాయి. అయితే, రాఘవపూర్‌కు చెందిన బొబ్బిలి సత్యనారాయణ అనే సామాజిక కార్యకర్త గతేడాది నవంబర్ 23న పెద్దపల్లి ఆర్డీవోకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టగా, రాఘవాపూర్ ఎంపీటీసీగా, రేషన్ డీలర్‌గా రెండింటిలో శ్రీనివాస్ కొనసాగుతున్నట్లుగా నిర్ధా రించారు. రేషన్ డీలర్‌గా కమీషన్ పొందుతూ ఎంపీటీసీగా విధులు నిర్వహించడం కుదరదని, మీపై చట్టప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకూడదో వారంలోగా తెలుపాలని శ్రీనివాస్‌కు జనవరి 19న నోటీస్ జారీ చేశారు. ఫిబ్రవరి 12న పెద్దపల్లి తహసీల్దార్ పీ రాజ్‌కుమార్ పర్సనల్ హియరింగ్ ద్వారా అనర్హుడైన తోట శ్రీనివాస్‌ను రేషన్ డీలర్ నుంచి తొలగించి మరొకరికి ఇవ్వనున్నట్టు ప్రకటించారు. కానీ, మరొక రేషన్ డీలర్ ఇన్‌చార్జ్‌గా ఇవ్వకుండా తోట శ్రీనివాస్‌నే కొనసాగించారు. జీవో 20 ప్రకారం తోట శ్రీనివాస్ రేషన్ డీలర్ లైసెన్స్ తొలగించలే దు. శ్రీనివాస్ జోడు పదవులను కొనసాగించడంపై సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ ఫిర్యాదుల పరంపరను కొనసాగించారు. ప్రజావాణిలో ఫిర్యాదులు చేశారు. జిల్లా పరిపాలనాధికారులు ఇచ్చిన ఆదేశాలు క్షేత్రస్థాయిలో మండల, జిల్లా స్థాయిలో అమలు కావడం లేదని పదే పదే విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది.

రికవరీ జరిగేనా..?

శ్రీనివాస్ జోడు పదవులను అనుభవించడంపై సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ మరోసారి జనవరిలో ఫిర్యాదు చేశారు. దాంతో శ్రీనివాస్‌పై అనర్హత వేటు వేయకుండా ఎంపీటీసీగా పొందిన వేతనాన్ని రికవరీ చేసేందుకు ఫిబ్రవరి 2న పెద్దపల్లి ఎంపీడీవో ఉత్తర్వులు ఇచ్చారు. శ్రీనివాస్ 2019 జూలై ఒకటి నుంచి 2021 మే 30 వరకు నెలకు ₹5వేల చొప్పున.. 2021 జూన్ ఒకటి నుంచి 2024 జనవరి 31 వరకు నెలకు ₹6500 చొప్పున గౌరవ వేతనాన్ని పొందగా మొత్తం ₹3,23,00 ప్రభుత్వానికి చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. కానీ, అది జరగలేదు. ఇటు రేషన్ డీలర్ షిప్‌ను సైతం రద్దు చేయలేదు. శ్రీనివాస్ ఒక వైపు గౌరవ వేతనాన్ని మరో వైపు రేషన్ డీలర్‌గా కమీషన్ పొందారు. ఎంపీటీసీగా రాజీనామా చేసి, రాజీనామాను ఆమోదించుకున్న శ్రీనివాస్ నుంచి ఆయన గౌరవ వేతనంగా పొందిన డబ్బులను రికవరీ చేస్తారా..? చేయరా..? అనేది చూడాలి.

తొమ్మిది రోజుల ముందే రాజీనామా

శ్రీనివాస్ పదవీ కాలం 2024 జూలై 4తో ముగిసి పోతుండగా.. తొమ్మిది రోజుల ముందుగా కలెక్టర్, జడ్పీసీఈవోకు తన రాజీనామా లేఖను అందజేశారు. జూన్ 25న లేఖను అందించగా.. 28న రాజీనామా ఆమోదిస్తున్నట్టు జడ్పీ సీఈవో నరేందర్ పెద్దపల్లి ఎంపీడీవోకు ఉత్తర్వులు ఇచ్చారు. గౌరవ వేతనం రికవరీ నుంచి తప్పించుకునేందుకే శ్రీనివాస్ రాజీనామా చేసి ఆమోదించుకున్నారా..? లేక భవిష్యత్తులో ఈసీ నుంచి ఏమైనా సమస్యలు వస్తాయని ఇలా చేశారా..? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.

సబ్బితంలో గుర్తుతెలియని వ్యక్తి అస్థిపంజరం

పెద్దపల్లిరూరల్, జూన్ 29: మండలంలోని సబ్బితం పరిధిలోని గట్టు సింగారం గుట్టల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి అస్థిపంజరాన్ని గ్రామస్తులు గుర్తించారు. గ్రామానికి చెందిన కొందరు గొర్రెల కాపరులు గుట్టలపై సుమారు 25 నుంచి 40 ఏళ్ల వయస్సుగల గుర్తుతెలియని పురుషుడి అస్థికలను గుర్తించి స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శికి సమాచారమిచ్చారు. కార్యదర్శి ఫిర్యాదు మేరకు బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామి కేసునమోదు చేసుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించి అస్థిపంజరానికి ప్రభుత్వ డాక్టర్లను అక్కడికే పిలిపించిన శవ పంచానామా చేయించారు.

విరమణ సహజం

ముత్తారం, జూన్ 29: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజమని వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు అన్నారు. శనివారం ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న లాయక్‌అలీ ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. లాయక్‌అలీ ఆధ్యాపకుడిగా ఎందరో విద్యార్థులను జీవితాలను తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో గడువాలని ఆకాంక్షించారు. అంతకు ముందు తోటి అధ్యాపకులు, సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు.

గీతన్నల సంక్షేమం కోసమే శేష జీవితం

పెద్దపల్లి టౌన్, జూన్ 29: గౌడ కులస్తుల సంక్షేమం కోసమే ఇక నుంచి శేష జీవితం అంకితమని మంచిర్యాల రిటైర్డ్ సీఐ చిప్ప రాజమౌళిగౌడ్ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌కే గార్డెన్స్‌లో ఉద్యోగ విరమణ పొందిన సీఐ రాజమౌళి దంపతులకు జ్ఞాపిక అందజేసి పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉద్యోగంలో ఉండగా ప్రజల కోసం పనిచేశానని, ఇక మీదట గౌడ సమాజ పురోగాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్కాకొమురయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్, నాయకులు బలసాని వెంకటేశంగౌడ్, సింగం సత్తయ్యగౌడ్, పెద్దంపేట్ శంకర్‌గౌడ్, భూషణవేన రమేశ్‌గౌడ్, ఏగోలపు సదయ్యగౌడ్, బాలసాని ఈశ్వర్‌గౌడ్, పడాల కొమురయ్యగౌడ్ ఉన్నారు.

అధ్యక్షుడిగా సంజీవ్

సుల్తానాబాద్ జూన్ 29: సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మాటేటి సంజీవ్‌తో పాటు కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. 23వ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన కార్యవర్గ సభ్యులతో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ చిదురు సురేశ్, ప్రమాణం చేయించారు. 12 మంది నూతన సభ్యులతో ఇండక్షన్ ఆఫీసర్ లయన్ గాలి పెళ్లి వెంకట్ ప్రమాణం చేయించారు. జోన్ చైర్మన్ వేముల విష్ణుమూర్తి, జీఎల్‌టీ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ వలస నిలయ, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, కొండ రాంబాబు, సుధాకర్, కార్యవర్గ సభ్యులు దీకొండ భూమేశ్, గజభింకారు జగన్, రాయల నవీన్, కోడూరి వెంకటేశం, నోముల వేణుగోపాల్, కట్ల సంపత్, డైరెక్టర్ మాటేటి కృష్ణప్రియ ఉన్నారు.

మల్లికార్జున్ ఎన్నిక

కోల్‌సిటీ, జూన్ 29: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షుడిగా పీ మల్లికార్జున్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎల్లప్ప, కోశాధికారిగా గోవర్ధన్‌రెడ్డి ఎన్నికయ్యారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ముఖ్యఅతిథిగా వైస్ డిస్టిక్ గవర్నర్‌ల యన్ సింహరాజు కోదండరాం హాజరై కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చే యించారు. గత పీఎస్‌టీలను శాలువాలతో సత్కరించారు. చెన్నూరు ఎమ్మెల్యే జీ. వివేక్, రామ గుండం మేయర్ అనిల్ కుమార్, మాజీ గవర్నర్లు మినేశ్ నారాయణ్ టండన్ ఉన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపిక పోటీలు

జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో మాధవి

పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి రూరల్ జూన్ 29: స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి జిల్లా స్థాయి క్రీడా పోటీలను శనివారం ఐటీఐ కాలేజీ గ్రౌండ్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి డీ మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో 26 మంది బాలురు, 17 మంది బాలికలు పాల్గొన్నారని, ఇక్కడ పది పాయింట్లు పైన వచ్చిన విద్యార్థిని, విద్యార్థులను జూలై 7న స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట ఆవరణలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని డీవైఎస్‌వో సురేశ్ తెలిపా రు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్, పేట టీఎస్ జనరల్ సెక్రటరీ వీ సురేందర్, పీఈటీలు కడారి రవి, లక్ష్మణ్, సీహెచ్ శైలజ, శోభారాణి, ప్రణయ్, హరికృష్ణ, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, జావేద్, ఖాజాబీ, శ్రీధర్, సోమశేఖర్, కుమారస్వామి, రమ్య, కవిత, సునీత పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి టౌన్, జూన్ 29: నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లేల ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా విద్యార్థులు నీట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రధాని మోడీ పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. లీకేజీకి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. సంబంధిత మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు ఆర్లా సందీప్, కల్లేపల్లి అశోక్, మనోహర్, శ్రీకాంత్, వినోద్, రాహుల్ తదితరులు ఉన్నారు.

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

పెద్దపల్లిలో ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని జిల్లా అధికారులు అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్ విజ్ఞప్తి చేశారు. శనివారం కేవీపీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అధిక ఫీజులతో ప్రైవేట్ విద్యా సంస్థలు సామాన్యులను కొల్లగొడుతున్నాయని ఆరోపించారు. ఇక్కడ మోదుంపల్లి శ్రావణ్, గద్దల శేఖర్, రాజు, ఇమ్రాన్ ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రామగిరి, జూన్ 29: సింగరేణి ఆర్జీ-3 ఏరియా సివిక్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు ఉడుత శంకర్ డిమాండ్ చేశారు. శనివారం ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. సంఘం నేతలు కిరణ్ రెడ్డి, జాగరి రజిత, శ్రీధర్, వీణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

నిర్వాసితులకు చట్టప్రకారం పరిహారం

పెద్దపల్లి, జూన్29: వరంగల్ -మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు, ఆస్తులు కోల్పోతున్న నిర్వాసితులకు చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వాసితులతో సమావేశమై వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయ రహదారుల నిర్మాణ అలైన్‌మెంట్ కేంద్రం పరిధిలోని సంస్థ నిర్ణయిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో మార్పు ఉండదని స్పష్టం చేశారు. భూములతో పా టు బోర్లు, బావులు, చెట్లు, మోటర్లు, ఇండ్లు, పైప్‌లైన్ తదితర ఆస్తులకు విలువ కట్టి పరిహారమిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీవో హనుమానాయక్ తహసీల్దార్లు ఉన్నారు.

ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

పెద్దపల్లి కమాన్, జూన్ 29: విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమని వరంగల్‌కు చెందిన నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శనివారం గాయత్రీ విద్యానికేతన్ ఆధ్వర్యంలో 8,9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు జ్ఞాన తృష్ణతో నిరంతరం అభ్యసనం చేయాలని సూచించారు. గాయత్రీ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియొద్దీన్, రమేశ్ బాబు, లింగేశ్వర్, స్రవంతి ఉన్నారు.

యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

యంత్రాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న జీఎం సూర్యనారాయణ

యైటింక్లయిన్ కాలనీ జూన్ 29 : భారీ యంత్రాలను సద్వినియోగం చేసుకుని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ ఉద్యోగులకు సూచించారు. శనివారం ఓసీపీ-3 కృషి భవన్‌లో ఇటీవల కొనుగోలు చేసిన హైడ్రాలిక్ క్రేన్ యంత్రానికి ప్రత్యేక పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈ యంత్రం 40 టన్నుల సామర్థ్యం కలిగిందని, దీనిని 1.48కోట్లతో కొనుగోలు చేశామని తెలిపారు. ఓసీపీ-3 ఉద్యోగుల మీద ఉన్న నమ్మకంతో సంస్థ సీఅండ్ఎండీ, డైరెక్టర్స్ అడుగగానే కొత్త వాహనాలను కొనుగోలు చేసి అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, ఏరియా ఇంజనీర్ నర్సింహారావు, పీవో మధుసూదన్, పీఈ రాజాజీ, కాలనీ మేనేజర్ డీ రమేశ్, పిట్ సెక్రటరీ ఎజ్జ రాజయ్య, షావల్ సెక్షన్ హెచ్‌వోడీ జనార్దన్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ అహ్మద్, సంక్షేమాధికారి సురేందర్ ఉన్నారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులే

రాజిరెడ్డిని సన్మానిస్తున్న ఎంపీపీ కరుణశ్రీ

ధర్మారం,జూన్29: విద్యార్థులను తరగతి గదిలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులేనని ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ అన్నారు. కటికెనపల్లి జిల్లా జడ్పీ స్కూల్ ఇంగ్లిష్ టీచర్ మిర్యాల రాజిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఎంపీపీ హాజరై మాట్లాడుతూ 28 సంవత్సరాలుగా రాజిరెడ్డి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం రాజిరెడ్డి దంపతుల ను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఏ. మల్లేశం, కరీంనగర్ డీఆర్‌డీవో శ్రీధర్, ధర్మారం, జూలపల్లి ఎంఈవోలు పినుమల్ల ఛా యాదేవి, కవిత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ పెసరి స్వప్న, ప్రధానోపాధ్యాయులు పోతు ప్రభాకర్, బల్మూరి పద్మ, సత్యం, కర్ర భూంరెడ్డి, శ్రీనివాస్, నూతి మల్లయ్య, నున్నావత్ మోతిలాల్ నాయక్, దశరథరెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు రవికుమార్, గంగారెడ్డి,రఫీ, ప్రభాకర్‌రెడ్డి, రమాదేవి, జానకి టీజీబీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పాల్గొన్నారు.

విమరణ డీటీ మల్లారెడ్డికి సన్మానం

ధర్మారం మండల డీటీ మల్లారెడ్డి ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎంపీపీ కరుణశ్రీ, తహసీల్దార్ అంబటి రజిత, వరలక్ష్మి ఉన్నారు.

బల్దియా డిప్యూటీ కమిషనర్‌కు వీడ్కోలు

త్రియంబకేశ్వర్‌ను సన్మానిస్తున్న మేయర్, కమిషనర్

కోల్‌సిటీ, జూన్ 29: రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు సేవలు మరువలేనివని నగర మేయర్ అనిల్ కుమార్ కొనియాడారు. ఉ ద్యోగ విరమణ చేసిన ఆయనను శనివారం కార్యాలయంలో ఘనంగా సత్కరించి వీ డ్కోలు పలికారు. నగర కమిషనర్ సీ.హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ వివిధ మున్సిపాలిటీలలో ఇద్దరం కలిసి పని చేశామనీ, రోజువారీగా నగర పాలక సంస్థ కార్యకలాపాలతోపాటు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో తనకు ఎంతో తోడ్పాటు అందించారని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బాల రాజ్‌కుమార్, శంకర్ నా యక్, కృష్ణవేణి, నాయకులు వేగోలపు శ్రీనివాస్ గౌడ్, పొన్నం లక్ష్మణ్, మురళీధర్‌రావు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ అధికారులు రాజలింగు, చిన్నారావు, సుచరణ్, మనోహర్, రామన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ'లో ఆకస్మిక తనిఖీ

చిన్నారి ఎత్తును కొలుస్తున్న ఏసీడీపీవో

జూలపల్లి, జూన్ 29: జూలపల్లిలోని కుర్మపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం పెద్దపల్లి ఐసీడీఎస్ అడిషనల్ సీడీపీవో సంపద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిజిస్టర్లు, పిల్లల బరువు, ఎత్తు, సరుకులు పరిశీలించారు. ప్రభుత్వ పనివేళలు తప్పకుండా పాటిస్తూ సేవలందించాలని సూచించారు. చిన్నారుల తల్లులతో సమావేశమై ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సూపర్‌వైజర్ తోట లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ కొండ అలేఖ్య ఉన్నా రు.

అటెండర్‌కు ఆత్మీయ వీడ్కోలు

జూలపల్లి, జూన్ 29: జూలపల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మహ్మద్ హుస్సేన్‌కు శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పూల మాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. ప్రశంసాపత్రం అందించి హుస్సేన్ చేసిన సేవలను కొనియాడారు. ఎంపీటీసీ అమరగాని మమత, జూలపల్లి, ధర్మారం ఎంఈవోలు కవిత, చాయదేవి, హెచ్ఎంలు సరస్వతీ, ప్రదీప్‌రెడ్డి, ప్రభాకర్ ఉన్నారు.

బుక్‌స్టాల్ నిర్వాహకులకు జరిమానా

కోల్‌సిటీ, జూన్ 29: రామగుండం బల్దియా పరిధిలో డీఅండ్‌వో ట్రేడ్ లైసెన్స్ లేకుండా పుస్తకాలు విక్రయిస్తున్న బుక్ స్టాల్ నిర్వాహకులకు బల్దియా అధికారులు జరిమానా విధించారు. పవర్‌హౌస్ కాలనీలోని ఓ ఇంట్లో అనుమతి లేకుండా పుస్తకాలు నిల్వ చేసి శ్రీ స్టూడెంట్ బుక్ పాయింట్ పేరుతో విక్రయాలు జరుపుతూ మీ సేవలో డీ అండ్ ఓ లైసెన్సు కోసం నగర పాలక సంస్థకు దరఖాస్తు సమర్పించారు. శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వెళ్లిన హెల్త్ అసిస్టెంట్ కిరణ్, శ్రీనివాస్ పరిశీలించగా లైసెన్సు కోసం ఆన్‌లైన్‌లో తప్పుడు కొలతలు నమోదు చేసినట్లుగా గుర్తించారు. మున్సిపల్ చట్టం-2019 ప్రకారం నిర్ణీత రుసుంకు 25 రెట్ల జరిమానా రూ.13,500 విధించారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి

పెద్దపల్లి, జూన్29: జిల్లాలోని ప్రైవేట్ దవాఖానలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్‌కుమార్ శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2010 నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో ధరల పట్టికల బోర్డులను ప్రదర్శించాలని, హాస్పిటళ్లలోని డాక్టర్లు, సిబ్బంది సేవల వివరాలు తెలియజేయాలన్నారు.

నిధులివ్వాలని వినతి

పెద్దపల్లి టౌన్, జూన్ 29:పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డు అభివృద్ధికి రూ. 40 లక్షల నిధులు కేటాయించాలని కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి ఎమ్మెల్యే విజయరమ ణారావుకు ఆయన నివాసంలో వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ నాయకులు సయ్యద్ మస్రత్, మసూద్, బొంకూరి సురేందర్ ఉన్నారు.

ఏఎల్‌పీ గని సందర్శన

రామగిరి, జూన్ 29: సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ శనివారం ఏఎల్‌పీ గనిని సందర్శించారు. ముందుగా ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, పీఓ నాగేశ్వరరావుతోపాటు సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో లాంగ్‌వాల్, బోల్డర్ మైనింగ్ పనితీరుపై చర్చించారు. అనంతరం 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను పరిశీలించి భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఓసీపీ-1 పీఓ రాధాకృష్ణ, ఓసీపీ-2పీఓ రాజేందర్, ఇంజినీర్ రఘురాం, ఎస్‌వోఎం జనార్దన్ ఉన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

పెద్దపల్లిరూరల్, జూన్ 29: మండలంలోని అప్పన్నపేటలో కొంత కాలంగా కొనసాగుతున్న భూవివాదం విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గ్రామానికి చెందిన చీకటి పోచాలు, నీలి స్వప్న శ్రీనివాస్ దంపతుల మధ్య కొన్నేళ్లుగా ఇంటి పరిసరాల్లోని భూమి విషయంలో వివాదం కొనసాగుతున్నది. శనివారం సైతం హద్దుల విషయంలో వివాదం చెల రేగింది. ఈ నేపథ్యంలో ఠాణాలో ఫిర్యాదు చేశారు. బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్.స్వామి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

పెద్దపల్లి, జూన్29: పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్‌ను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి నుంచి అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ పాల్గొని మాట్లాడారు. ధరణి దరఖాస్తులను వారం రోజుల్లో డిస్పోజ్ చేసి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు.

కరెంట్‌షాక్‌తో బర్రె మృతి

కోల్‌సిటీ, జూన్ 29: రామగుండం 9వ డివిజన్ పరిధి జనగామ శివారులో శనివారం విద్యుదాఘాతంతో బర్రె మృత్యువాత పడ్డది. గ్రామంలోని రుద్రభట్ల ప్రవీణ్‌కు చెందిన బర్రె మేత కోసమని వెళ్లి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకి షార్ట్ సర్క్యూట్‌తో మరణించింది. దీని విలువ రూ.80వేల వరకు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు.

రైతుభరోసాపై అభిప్రాయాల సేకరణ

మంథని, జూన్29: మంథని పీఏసీఎస్ ఆఫీసులో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం రైతు భరోసా పథకంపై ప్రత్యేక సభ నిర్వహించారు. డీఏవో ఆదిరెడ్డి, సహకార శాఖ సూపరింటెండెంట్ సువర్ణ, మానిటరింగ్ అధికారి ముఫాసిర్ అహ్మద్, ఏవో శ్రీకాంత్ హాజరయ్యారు. రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, డైరెక్టర్ ఆకుల రాజబాపు, కార్యదర్శి మామిడాల అశోక్‌కుమార్ ఉన్నారు.